# పత్రికా ప్రకటన

తేది.11.08.2017.

# సైకిల్ ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర డీజీపి గారు

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు అధికారులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో మరియు మెహతా ఫౌండేషన్ వారి సహకారంతో చేపట్టిన సైకిల్ ర్యాలీని ది.11.8.17న రాష్ట్ర డిజిపి శ్రీ నండూరి సాంబశివరావు ఐపిఎస్ గారు ప్రారంభించడం జరిగింది. గ్రీన్ సైక్లో థాన్ పేరుతో "సైకిల్ తొక్కండి, పర్యావరణాన్ని పరిరక్షించండి, ఆరోగ్యాన్ని కాపాడుకుకోండి" మరియు "సైకిల్ ప్రయాణం-వ్యయం సున్నా, వ్యాయామం మిన్న, ఆరోగ్యం భహుమిన్న" నినాదాలతో దివ్యాంగులకు స్ఫూర్తిగా సైకిల్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.

ప్రకాశం బ్యారేజీ సీతమ్మవారి పాదాల వద్ద ప్రారంభించిన ఈ సైకిల్ ర్యాలీలో సుమారు 100 మంది వరకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్సు, పారామిలటరీ సిబ్బంది మరియు అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం డీజీపి గారు మాట్లాడుతూ... నూతన రాజధాని అమరావతిలో ఈ తరహా ర్యాలీ నిర్వహించడం ఇదే తొలిసారిగా పేర్కొంటూ, దివ్యాంగులు కూడా ఈ ర్యాలీలో పాల్గొనడం గర్వకారణంగా ఉందని అభినందించారు. విజయవాడ నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ ఓంగోలు మీదుగా తిరుపతి వరకు ఐదురోజు పాటు కొనసాగుతుంది.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ క్రాంతి రాణా టాటా ఐపిఎస్, ట్రాఫిక్ ఏడిసిపి శ్రీ నాగరాజు గారు, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ శ్రీనివాసరావు గారు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --